వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ ఆదివారం 14 సెప్టెంబర్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 46

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

పాడుబడ్డ పాఠశాలలో మత్తుపదార్థాల తయారీ

కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటా సాధిస్తాం

904 టీఎంసీలు కేటాయించేలా పట్టుబట్టాలి

- ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించాలి
- నీటిపారుదల శాఖ నిపుణులు,
- న్యాయవాదులతో సీఎం రేవంత్‌రెడ్డి
- నీటి వాటాల సాధనలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ

2లో..

కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలిస్తుండటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్‌తోపాటు పులిచింతలలోని జలవిద్యుత్తు ప్రాజెక్టులు మూతపడే ప్రమాదం ముంచుకొచ్చింది. తెలంగాణ తరఫున సరైన వాదనలను వినిపించేందుకు ఇదే మంచి అవకాశం. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ జారవిడవొద్దు.

2లో..

దేశానికి మణిహారం మణిపూర్

- మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
- రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ
- శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం

రెండేళ్ల తరవాత
- మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ
- మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు

మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు.

మధ్యతరగతి ప్రజల సొంతింటి కల

సాకారానికి నిధిని ఏర్పాటుచేయండి
సుప్రీం ధర్మాసనం సూచన

న్యూఢిలీ: పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరా ను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, -టైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమి-టె-డ్ (కఆఈర) లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు- చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

యూరియా కోసం రైతుల పోరాటం

బీబీపేటలో పోలీస్ స్టేషన్‌లో టోకెన్ల పంపిణీ

కామారెడ్డి: కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఎదుట శనివారం యూరియా కోసం రైతుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. వందల మంది రైతులు ఒకేసారి పంపిణీ కేంద్రానికి వచ్చారు. వారిని పోలీసులు అదుపు చేయలేకపోయారు. ఒక దశలో పోలీసులపైనా అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రైతులను స్థానిక పోలీస్ స్టేషన్‌కు పిలిపించి.. పోలీసుల సమక్షంలో టోకెన్లు అందజేశారు. అనంతరం పీఏసీఎస్ వద్ద 930 యూరియా బస్తాలను రైతులకు అందించారు. పోలీస్ స్టేషన్ వద్ద టోకెన్లు తీసుకునే సమయంలో మల్కాపూర్‌కు చెందిన రైతు అంబల్ల చిన్నరేకయ్య ఫిట్స్ వచ్చి పడిపోవడంతో ఆందోళన నెలకొంది. ఆయన్ను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు.

ఆయన కోలుకున్నట్లు- స్థానికులు తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు రప్పించి టోకెన్లు ఇవ్వడం ఏంటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిని అదుపులోకి తేవడానికి తాము పోలీస్ స్టేషన్‌కు రప్పించామని పోలీసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. మెదక్ జిల్లా చేగుంటలోని రైతు వేదిక వద్ద వర్షంలో సైతం అన్నదాతలు బారులు తీరారు. చేగుంట రైతు వేదికకు 1500 వందల యూరియా బస్తాలు వచ్చాయన్న సమాచారంతో రైతులు భారీగా తరలివచ్చారు. తిండితిప్పలు మాని యూరియా కోసం వస్తే.. ఒకే బస్తా ఇస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందించి రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

మావోయిస్టు నేత సుజాత లొంగుబాటు

రూ. 25 లక్షల చెక్కు అందించిన డీజీపీ

ఆమెపై 106 కేసులు నమోదు, కోటి రివార్డు.

మల్లోజుల సతీమణి, 43 ఏండ్లుగా అజ్ఞాతం.

హైదరాబాద్: మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాత శనివారం డీజీపీ ఎదుట లొంగిపోయారు. గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికల్ పేట గ్రామానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయ కురాలు, పశ్చిమబెంగాల్లో 2011 జరిగిన ఎన్ కౌంటర్ మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్జీ భార్య. ప్రస్తుతం ఛత్తీస్ గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇన్చార్జిగా ఉన్నారు. 43 ఏండ్లుగా అజ్ఞాతంలో ఉన్న సుజాత 106 కేసుల్లో నిందితురాలని పోలీసు రికార్డుల్లో నమోదయ్యాయి. ఆమెపై రూ.కోటి రివార్డు ఉంది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కి రావాలని అన్నారు. సుజాత మొదట్లో ఆర్ఏ స్యూ, జన నాట్యమండలిలో పని చేశాదని చెప్పారు. 1996లో కమాండర్ గా విధులు నిర్వహించారని, 2001లో రాష్ట్ర కమిటీ సభ్యు రాలిగా పనిచేశారని అన్నారు. ఆనారోగ్య కారణాలతో సుజాతక్క బయటికి వచ్చారని తెలిపారు. ఆమెకు రూ.25 లక్షల రివార్డు అం దించినట్టు తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు 404 మంది యూజీ క్యాడర్లు, నలుగురు రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక డివిజన్ కమిటీ కార్యదర్శి, 8 మంది డివిజనల్ కమిటీ సభ్యులు, 34 మంది ఏరియా కమిటీ సభ్యులు పోలీసుల ఎదుట లొం గిపోయారని డీజీపీ వివరించారు.

గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

2లక్షల ఉద్యోగాల హామీని విస్మరించిన రేవంత్

అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ ఏం మాట్లాడారు

నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో పోరాడుతాం

నిరుద్యోగ మేళాలో ఎమ్మెల్యే హరీష్ రావు

ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి

గద్వాల:పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డికి భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సవాల్ విసిరారు. ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్‌లో చేరి, తాము ఇంకా భారత రాష్ట్ర సమితిలో ఉన్నామంటున్నారంటే వారిని ఏమనాలో తెలియడం లేదన్నారు. ప్రభుత్వంలోని చాలామంది మంత్రులు అవినీతిలో కూరుకుపోయారని విమర్శించారు. గ్రూప్-1 ఉద్యోగాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. శనివారం గద్వాల తేరు మైదానంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 'గద్వాల గర్జన' పేరుతో నిర్వహించిన బహిరంగసభలో కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలో మరో 9 నెలల్లో ఉప ఎన్నికలు రాబోతున్నాయని జోస్యం చెప్పారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు ఆగ్రహంతో ఉందన్న విషయాన్ని సీఎం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. తలసరి ఆదాయంలో ప్రథమస్థానంలో ఉన్న తెలంగాణను దివాలా తీయించారని ఆవేదన వ్యక్తం చేశారు. అసత్యాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తాను భారత రాష్ట్ర సమితిలో ఉన్నానని ఉదయం చెబుతారు.. సాయంత్రానికి సీఎం దగ్గరుంటారని ఎద్దేవా చేశారు. గద్వాలలో భారత రాష్ట్ర సమితి హయాంలో నిర్మించిన రెండు పడక గదుల గృహాలను ముగ్గురు మంత్రులు ఇందిరమ్మ ఇళ్లంటూ ఇటీవల పంపిణీ చేశారన్నారు. అవి ఎవరి హయాంలో నిర్మించారో మీకు తెలుసని ప్రజలకు కేటీఆర్ గుర్తుచేశారు.

భాజపాలో భారత రాష్ట్ర సమితి మానసికంగా విలీనమైంది

హైదరాబాద్:తెలంగాణలో కేసీఆర్ కుటుంబ రాజకీయ శకం ముగిసిందని, భాజపాలో భారత రాష్ట్ర సమితి మానసికంగా విలీనమైందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. కాళేశ్వరం విషయంలో సీబీఐ విచారణ నుంచి తప్పించుకోవడానికి భాజపాతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకుందని, అందుకే ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉందని ఆరోపించారు. శనివారం గాంధీభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి అధ్యక్షతన ఇందిరాభవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు. 'మోదీ మెప్పు పొంది కాళేశ్వరం విచారణ నుంచి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా కేటీఆర్, హరీశ్‌రావులు రాహుల్‌గాంధీని విమర్శిస్తున్నారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో తేలుస్తామని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు అన్నారు. మరిన్ని రోజులైనా ఎందుకు మౌనంగా ఉన్నారు? పార్టీ ఫిరాయింపుల అంశం స్పీకర్ పరిధిలో ఉంటుంది. కాంగ్రెస్‌లో యువతకు అవకాశాలు రావడానికి రాహుల్‌గాంధీనే కారణం. ఆయన ప్రధానమంత్రి కావడమే ఎజెండాగా యువజన కాంగ్రెస్ పని చేయాలి' అని మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ఆయా సమావేశాల్లో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, నాయకులు కోట నీలిమ, రోహిన్‌రెడ్డి, సామ రాంమోహన్‌రెడ్డి, సంధ్యారెడ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

సిద్దిపేట: గ్రూప్ వన్ పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిండని విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ లో కూర్చోబెట్టి హామీ ఇచ్చి మోసం చేశారు అని అన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని.. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్ వన్ లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం అడిగారని చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. తప్పును సరిదిద్దుకోకుండా మరోసారి అప్పీల్‌కి వెళ్లాలని ప్రభుత్వం భావించడం సిగ్గుచేటని.. అన్నారు. పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చుని హరీశ్ పేర్కొన్నారు.. చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే బాగుండు మంచి ఉద్యోగం వస్తేనే బాగుండు అని అనుకుంటారు. తప్పులేదు అలా అనుకోవడంలో.. కానీ జీవితంలో మొదటి అడుగు పడడం అనేది చాలా ముఖ్యమని పేర్కొన్నారు.సిద్దిపేట దాటి హైదరాబాదులో ఉద్యోగం చేస్తేనే మీకు అనుభవం వస్తుంది. ఉద్యోగం కోసం మీరు ఊరుదాటి వెళితే మీకు ప్రపంచం అర్థమవుతుంది. పోటీ- ప్రపంచంలో నువ్వెక్కడున్నావు, ఎక్కడ నిలబడ్డావు, ముందుకు సాగాలంటే ఏం చేయాలనే విషయాలతో మీ ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. కష్టం యొక్క విలువ తెలుస్తుంది డబ్బు విలువ తెలుస్తుందని హరీశ్ తెలిపారు. ఉన్నత ఉద్యోగానికి, ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోండని యువతకు తెలిపారు. రాష్ట్రంలో ఈరోజు ఏం జరుగుతుందో మీకు తెలవనిది కాదు.. గ్రూప్ వన్ ఎగ్జామ్ పెడితే నిరుద్యోగులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. లక్షల రూపాయలు ఫలాన మంత్రులు, ఫలాన అధికారులు లంచం అడిగారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా పరీక్ష నిర్వహిస్తారా అని స్వయంగా హైకోర్టు ప్రభుత్వంపై మొట్టికాయలు వేసింది. నిజంగా తప్పు చేయకపోతే ముఖ్యమంత్రి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. అవినీతికి పాల్పడ్డ వారిని శిక్షించాలి. తప్పును సరిదిద్దకుండా మరో అప్పీల్‌కి పోదామని చెప్పడం మూర్ఖత్వం. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. రెండేళ్లు పూర్తకావస్తున్నాయి. 2 లక్షలు ఉద్యోగాలు ఏమయ్యాయి రేవంత్ రెడ్డి? రాహుల్ గాంధీని అశోక్ నగర్ చౌరస్తాలో కూర్చోబెట్టి మాటిచ్చారు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని.. ఏమైంది?' అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగ నోటిఫికేషన్ వేసింది కేసీఆర్.. పరీక్ష నిర్వహించింది కేసీఆర్.. ఇంటర్వ్యూ నిర్వహించింది కేసీఆర్.. కేవలం ఉద్యోగ పత్రాలు ఇచ్చింది మాత్రం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గట్టిగా నిలదీస్తే చర్చ పెట్టకుండా ఒక అంశాన్ని బట్టి జాబ్ క్యాలెండర్ అని పారిపోయారు. జాబ్ క్యాలెండర్ కాదు అది జాబ్ లెస్ క్యాలెండర్.. ప్రియాంక గాంధీతో హుస్నాబాద్ సభలో చెప్పించారు.. నిరుద్యోగ యువతకు నాలుగువేల నిరుద్యోగ భృతి ఇస్తామని. ఏమైంది.? ప్రభుత్వం నిరుద్యోగ యువతని పూర్తిగా మోసం చేసింది. మీ పక్షాన మేము పోరాటం చేసి అసెంబ్లీలో ప్రశ్నిస్తాము. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హరీశ్ అన్నారు. వెటర్నరీ కాలేజ్ ని సిద్దిపేటలో పెడితే రేవంత్ రెడ్డి కొడంగల్ కి తరలించారు. సిద్దిపేటకు అన్యాయం చేశారు. వెయ్యి పడకల ప్రభుత్వ ఆసుపత్రి కట్టించాము. 90శాతం పని పూర్తయింది. ఆ చిన్న పనిని కూడా చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఈ ప్రభుత్వం పాజిటివ్ డైరెక్షన్ కంటే నెగటివ్ డైరెక్షన్ లో ఎక్కువ వెళ్తుందని హరీశ్ పేర్కొన్నారు. మరిన్ని జాబ్ మేళాలు మీకోసం ఏర్పాటు- చేస్తామని యువతకు భరోసా కల్పించారు. మొన్న నేను లండన్ కి వెళ్ళినప్పుడు కూడా మన ఐటీ- టవర్లో కంపెనీలు ఏర్పాటు- చేయాలని అక్కడ ఉన్న తెలంగాణ బిడ్డలను కోరడం జరిగింది. ఈసారి ఎంతమందికి అవకాశం వస్తే అంతమంది ఉద్యోగాల్లో చేరాలని కోరుతున్నాను. దాదాపు 30 కంపెనీలు మీకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఇక్కడికి వచ్చాయి. మీ ఆలోచన సిద్దిపేట నుండి హైదరాబాద్‌కి పరిమితం కావద్దు. ముంబై కో, ఢిల్లీ అక్కడి నుండి ప్రపంచవైపుకు సాగాలి. ఇతర దేశాల్లో మన దగ్గర నుంచి వెళ్లిన పిల్లలు చదువుతూ చిన్న ఉద్యోగం అయినా చేస్తూ వారి కలలను సహకారం చేసుకుంటారు. ఇక్కడ మనమూ ఈ జాబ్ చేయాలా అంటే చిన్న ఉద్యోగం చేయాలనే అనుకుంటాం కానీ అక్కడ ఉద్యోగం చేయడమే గౌరవంగా భావించి చిన్నదైనా, పెద్దదైన చేస్తూ వారి లక్ష్యాన్ని సాధిస్తారు. మీరు కూడా మొదటి అడుగు వేయండి. పోటీ- ప్రపంచంతో పోటీ-పడి జీవితంలో మిమ్మల్ని మీరు సాధించండని హరీశ్ యువతకు హరీశ్ మార్గదర్శనం చేశారు.

కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటా సాధిస్తాం

హైదరాబాద్: "కృష్ణాలో నికర, మిగులు, వరద జలాల్లో ఏవైనా సరే... తెలంగాణకు చెందాల్సిన వాటాలో చుక్క నీటిని కూడా వదులుకునేది లేదు. మన రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన 904 టీఎంసీల వాటాను సాధించి తీరుతాం. ఇందుకోసం ట్రైబ్యునల్‌లో సమర్థ వాదనలు వినిపించడానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలి" అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అవసరమైన ఆధారాలన్నీ న్యాయనిపుణులకు అందించాలని ఇంజినీర్లు, అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని, రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో దిల్లీలో కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ విచారణ జరగనుండగా తెలంగాణ తుది వాదనలు వినిపించనుంది. ఈ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై శనివారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ అంజద్ హుస్సేన్, సీఎంవో కార్యదర్శి మాణిక్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... "కృష్ణా జలాల్లో తెలంగాణకు ఇంతకాలం జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేయాలి. రాష్ట్ర సాగు, తాగునీటి అవసరాలతోపాటు మెట్ట, కరవు ప్రాంతాలైన ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప వేరే గత్యంతరం లేదనే విషయాన్ని ట్రైబ్యునల్ దృష్టికి బలంగా తీసుకెళ్లాలి. నదీజలాల వాటాల పంపిణీ, సహజ న్యాయసూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడిన తెలంగాణకు కృష్ణాలో 904 టీఎంసీల నీళ్లు రావాల్సి ఉంది. అందుకనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలి. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణాపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించతలపెట్టిన, అసంపూర్తిగా ఉన్న, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రైబ్యునల్ ముందుంచాలి.

పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన న్యాయమైన వాటాలను సాధించకపోగా... ఏపీకి 512 టీఎంసీలను కట్టబెట్టి, 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసింది.

పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ నాటి ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. ఈ నిర్లక్ష్య, ఉదాసీన వైఖరి కారణంగా ఏపీ కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోయిన విషయాన్ని ట్రైబ్యునల్‌కు వివరించాలి. ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోలేదు.

శ్రీశైలం జలాశయం పూర్తిగా నిండకముందే... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు నుంచి రోజుకు 10 టీఎంసీల నీటిని ఇతర బేసిన్లకు తరలిస్తోంది. ఇందుకోసం కాలువల సామర్థ్యాన్ని పెంచుకుంటోంది. పట్టిసీమ తదితర ప్రాజెక్టుల నుంచి సైతం ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న తీరును ఆధారాలతో సహా ట్రైబ్యునల్‌కు నివేదించాలి" అని సీఎం న్యాయ నిపుణులకు సూచించారు.

బూర్గుల నిబద్ధత నేటితరానికి ఆదర్శం: సీఎం

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుకు ప్రజల

దేశానికి మణిహారం మణిపూర్

ఇంఫాల్:మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపుర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపుర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపుర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపుర్ లో మోడీ పర్యటించారు. మణిపుర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంఫాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపుర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నెల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపుర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపుర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపుర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపుర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపుర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు- చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పుర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించ కుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపుర్‌లో చెలరేగిన అల్లర్లలో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు-చేసింది. మిజోరం, మణిపుర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది.

స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తాం.

బీజేపీ టికెట్ కోసం అన్ని పార్టీల నాయకులు క్యూ కడుతున్నారు.నిజామాబాద్ ఎంపీ అర్వింద్.

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:

స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తాం అని, బీజేపీ టికెట్ కోసం అన్ని పార్టీల నాయకులు క్యూ కడుతున్నారనీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో శనివారం జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యకతన సేవా పక్షం జిల్లా కార్యాశాల నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల కోసం అన్ని పార్టీల నాయకులు బీజేపీ టికెట్ కోసం క్యూ కడుతున్నారని, గెలుపు గుర్రాలకే టికెట్ ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలువదు అని స్వయంగా ఫోన్స్ చేస్తున్నారనీ, కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితి లేదు, మాకు బీజేపీ టికెట్ ఇవ్వండి అని మోర పెట్టుకుంటున్నారనీ పేర్కొన్నారు. జిల్లాలో అన్ని స్థానాల్లో బీజేపీ కైవసం చేసుకుంటుంది, కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికి సముచిత న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు ప్రతి రంగంలో బీజేపీ ప్రభుత్వమే కృషి చేస్తోంది. తెలంగాణలో కూడా అదే విధంగా బీజేపీ జెండా ఎగరబోతుంది" అని తెలిపారు. సేవా పక్షం లో భాగంగా ప్రతి బూత్ స్థాయిలో కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గోపిడి ప్రవంతి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి నాగోళ్ల లక్ష్మి నారాయణ, న్యాలం రాజు పాల్గొన్నారు.

కాలేజీల బంద్‌ను నివారించాలి.

ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి పీడీఎస్ యు డిమాండ్.

వేగుచుక్క న్యూస్,

ఫీజు బకాయిల కోసం కాలేజీ యాజ మాన్యాలు తలపెట్టిన సమ్మెను పరిష్కరించాలని, పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్మ గణేష్ డిమాండ్ చేశారు. శనివారం నగరంలో విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 15వ తేదీ నుండి ప్రైవేటు, కార్పొరేట్ ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ, ఫార్మసీ కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో, తమ కళాశాలలు మూసివేస్తామని యాజమాన్యాలు ప్రకటించాయన్నారు. కాలేజీల బంద్ వల్ల విద్యార్థుల చదువుకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వం, ప్రైవేటు కాలేజీల మధ్య విద్యార్థులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల బకాయిలతో విద్యార్థుల చదువులు పూర్తిచేసినా, ప్రైవేటు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీంతో పేద మధ్య తరగతి విద్యార్థులు పైచదువులు, ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారన్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమ్మెను నివారించాలన్నారు. పెండింగులో వున్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అఫూర్, అరుణ్, హర్షిత్, ఆదిత్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో లా అండ్ ఆర్డర్ గాడితప్పింది.

నిజామాబాద్ పిఫ్ఐ, ఐసిస్ ఉగ్రవాదులకు అడ్డగా మారింది.

లవ్ జిహాద్ కోసం స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు.

నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఘాటు వ్యాఖ్యలు.

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో లా అండ్ ఆర్డర్ గాడితప్పిందని ఎంపీ ధర్మపురి అరవింద్ ఆరోపించారు. జిల్లాలో ఇటీవల ఐసిస్ సంబంధాలు కలిగిన యువకుడి అరెస్టు. నవీపేట్ లో నిమజ్జనం సందర్భంగా యువకుడి పై కేసు నమోదు అరెస్టు విషయంలో ఎంపీ అరవింద్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను కలిశారు. అనంతరం మీడియా సమావేశంలో ఎంపీ అరవింద్ మాట్లాడుతూ, తప్పు చేసిన వారి విషయంలో మత ప్రస్తావన విషయం ఎందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ రాజకీయాలతో సమాజంలో చీలికలు వస్తున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో పీఎఫ్ ఐ, ఐసిస్ ఉగ్రవాదుల శిక్షణ తరగతులు కనిపించడం ఆందోళన కలిగిస్తుందన్నారు.

హిందువుల పండుగలపై ఆంక్షలు ఎక్కువయ్యాయి.

నవీపేట్ మండల కేంద్రంలో గణేష్ నిమజ్జనం రోజు ఒక యువకుడు శోభాయాత్ర సందర్భంగా తీసిన ఫోటో విషయంలో పోలీసులు కేసు నమోదు చేసి ఆగమేగాల మీద అరెస్టు చేశారన్నారు. ఇదే విషయంలో స్థానిక మైనార్టీలు కొందరు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యేలా ర్యాలీ నిర్వహించి ఆందోళన చేసిన వారిపై కేసులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

హిందువుల పండుగలు ఉత్సవాల విషయంలో ఆంక్షలు లేదా ఒత్తిళ్లు ఎక్కువగా అయ్యా యని అన్నారు. హిందూ, ముస్లింల విషయంలో గంగ జామున తెహజీబ్ అంటూ ఉపన్యాసాలు ఇచ్చే నాయకులు హిందువుల విషయంలో జమున ఎందుకపోతు ంటే ఏం చేస్తున్నారని ప్రశ్నిం చారు. ఇటీవల జిల్లాలో ఐసిస్ ఉగ్రవాదుల ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిం చగా లవ్ జిహాద్ కోసం స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేయడం ఆందోళన కలిగిస్తుందన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడొద్దని ఎంపీ అరవింద్ అన్నారు. జిల్లా లో ఉగ్రవాద చర్యలు అరికట్టాలని సీపీ సాయి చైతన్యను కోరమని తెలిపారు.

ఎస్సారెస్పీని సందర్శించిన హైకోర్టు జడ్జిలు.

- న్యాయమూర్తులతో భేటీ అయిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి.

వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 13

: నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ ప్రాజెక్టును రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.సామ్ కోషి, జస్టిస్ సృజన శనివారం సందర్శించారు. పొరుగున ఉన్న నిర్మల్ జిల్లాలో పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఎస్సారెస్పీని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం, హైకోర్టు జడ్జిలు కలెక్టర్ తో భేటీ అయ్యి ఎస్సారెస్పీ ప్రాజెక్టు గురించి, జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

బూర్గుల చిరస్మరణీయ నేత

హైదరాబాద్:డాక్టర్. బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా చిరస్మరణీయుడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బహు భాషావేత్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజనీతిజ్ఞుడిగా రాష్ట్రానికి అందించిన సేవలను ఆయన వర్థంతి సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. రెవెన్యూ మంత్రిగా వినోబా భావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్ధత కల్పించి భూ-సంస్కరణలకు నాంది పలికారన్నారు. బూర్గుల గారి రాజకీయం, న్యాయ వ్యవస్థలపై అవగాహన, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన తెలిపారు.

నీటికుంటలో పడి నలుగురి దుర్మరణం.

- ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో ఘటన.

వేగుచుక్క న్యూస్, వాంకిడి:

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని ధాబా గ్రామంలో శనివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నీటికుంటలో పడి నలుగురు ప్రాణాలు కోల్పోయారు. చీకిలీవాగు నీటికుంటలో పడి అదే గ్రామానికి చెందిన మొహరే నిర్మల (30) మొహరే గణేష్ (12), వాడై మహేశ్వరి (10), అదే శశికళ (10) దుర్మరణం చెందారు. గ్రామ శివారులోని చికివాగు నీటికుంటలో యూరియా బస్తాలు కడుగుతుండగా ఓ ఖాళీ బస్తా నీటిలో కొట్టుకుపోయింది. ఆ బస్తాను తెచ్చేందుకు మొహరే గణేష్ నీటిగుంటలో దిగగా నీటి లోతు, ప్రవాహం అధికం ఉండటంలో గల్లంతయ్యాడు. గమనించిన తల్లి నిర్మల కుమారుడిని కాపాడేందుకు వెళ్లగా.. ఆమె వెంట శశికళ, మహేశ్వరి నీటికుంటలో గల్లంతయ్యారు. ఒడ్డున ఉన్న మరో అమ్మాయి గమనించి గ్రామస్తులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి మృతదేహాలను వెలికితీశారు. దీంతో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.

మహిళలకు గుడ్‌న్యూస్.. దసరా కానుకగా...

తెలంగాణ: తెలంగాణ సర్కార్ మహిళా సంఘాల సభ్యులకు గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని 4,079 మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం రూ. 6.11 కోట్ల రివాల్వింగ్ ఫండ్‌ను విడుదల చేసింది. ఈ ఫండ్ ద్వారా మహిళలు తమ వ్యాపారాలను వృద్ధి చేసుకోవడానికి, ఆర్థికంగా బలోపేతం కావడానికి అవకాశం కలుగనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో సంఘానికి రూ. 15 వేల చొప్పున ఈ నిధులను కేటాయించారు.

ఈ నిధుల వినియోగాన్ని పర్యవేక్షించే బాధ్యతను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, జిల్లా, మండల, గ్రామ సమాఖ్యలకు అప్పగించారు. ఈ పర్యవేక్షణ వల్ల నిధులు సక్రమంగా వినియోగంలోకి రానున్నాయి. స్వయం సహాయక సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేయనున్నాయి. ఈ ఫండ్ మొత్తం 32 జిల్లాలకు చెందిన 4,079 స్వయం సహాయక సంఘాలకు అందనుంది. ఇందులో అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలోని 397 సంఘాలకు అందనున్నాయి. మహబూబాబాద్ తర్వాత అత్యధిక నిధులు జోగులాంబ గద్వాల్ జిల్లాలోని మహిళా సంఘాలకు కేటాయించారు. మంచిర్యాల జిల్లాలో కేవలం 3 సంఘాలకు మాత్రమే ఈ ఆర్థిక సహాయం అందే అవకాశం ఉంది. ఈ నిధులు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలను ప్రోత్సహించడంతో పాటు, చిన్న వ్యాపారాలను ప్రారంభించడానికి లేదా విస్తరించడానికి ఉపయోగపడతాయి. తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా బలం చేకూరుతుంది. దసరాకు ముందే ఈ నిధులు మహిళల ఖాతాల్లోకి జమ కానున్నాయి.

65 లక్షల మందికి ఇందిరమ్మ చీరలు

దసరా,బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు 'ఇందిరమ్మ చీరలు' పంపిణీ చేయడానికి సిద్ధమైంది. ఈ నెల 23వ తేదీ నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ చీరల పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇతర మంత్రులు వివిధ జిల్లాల్లో లాంఛనంగా ప్రారంభిస్తారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మొత్తం 65 లక్షల మంది మహిళా సభ్యులకు ఒక్కొక్కరికి రెండు చీరల చొప్పున పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చీరల పంపిణీ సెప్టెంబర్ 21 నుండి 30 వరకు జరగనుంది. ఇప్పటికే 50 లక్షల చీరల తయారీ పూర్తయ్యింది. మరో 10 లక్షల చీరలు ప్రాసెసింగ్‌లో ఉన్నాయి. ఈ చీరల తయారీకి ఒక్కో చీరకు దాదాపు రూ. 800 ఖర్చు అయినట్లు అధికారులు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దాదాపు 11 లక్షల మంది మహిళలు ఈ చీరలను అందుకోనున్నారు.

రేణు అగర్వాల్ హత్య కేసు..

నిందితులను పట్టించిన ఇన్‌స్టా పోస్ట్, క్యాబ్ డ్రైవర్ తెలివిగా..!

హైదరాబాద్: కూకట్‌పల్లి స్వాన్ లేక్ అపార్ట్‌మెంట్‌లో జరిగిన రేణు అగర్వాల్ హత్య కేసును పోలీసులు చేధించారు. హత్య జరిగిన నాలుగు రోజుల్లోనే నిందితులను గుర్తించి జారండ్ రాష్ట్రం రాంచీలో అరెస్టు చేశారు. ఈ కేసులో నిందితులను పట్టుకోవటంలో ఇన్‌స్టాగ్రామ్ కీలక పాత్ర పోషించింది. హత్య తర్వాత నిందితులు ప్రయాణించిన క్యాబ్ డ్రైవర్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్‌ను చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ కేసు ఛేదన సులభమైంది.

కూకట్‌పల్లి స్వాన్ లేక్ అపార్ట్‌మెంట్‌లో నివసించే రేణు అగర్వాల్‌ను ఆమె ఇంట్లో పనిచేసే హర్ష, అదే అపార్ట్‌మెంట్‌లో పనిచేసే రోషన్ కలిసి దారుణంగా హత్య చేశారు. నిందితులు పది రోజుల క్రితమే పనిలో చేరినట్లు పోలీసులు గుర్తించారు. వీరు రేణు అగర్వాల్‌ను ప్రెషర్ కుక్కర్‌తో కొట్టి, కత్తితో పొడిచి అత్యంత పాశవికంగా చంపారు. హత్య అనంతరం సుమారు 6 తులాల మంగళసూత్రం, ఖరీదైన వాచీలు, మరికొంత నగదుతో పరారయ్యారు. హత్య తర్వాత నిందితులు హఫీజ్‌పేట్ ఎంఎంటీఎస్ స్టేషన్ వద్ద తమ స్కూటీని వదిలి అక్కడి నుంచి క్యాబ్‌లో విశాఖపట్నం మీదుగా జార?ండ్‌లోని రాంచీకి పారిపోయారు. పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు సొంత ఇంటికి కూడా వెళ్లకుండా ఓయో రూమ్‌లలో దాక్కున్నారు. ఈ నేరానికి పాల్పడిన నిందితులు ఇద్దరూ బ్యాగుతో లిఫ్ట్‌లో వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. ఈ కేసు దర్యాప్తులో ఐదు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించిన పోలీసులు, నిందితుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. వారు వదిలి వెళ్ళిన స్కూటీని గుర్తించి, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు కొనసాగించారు. అయితే, నిందితులు రాంచీకి పారిపోయిన విషయం వారికి తెలియలేదు. ఈ సమయంలోనే ఊహించని విధంగా ఒక క్లూ లభించింది.

నిందితులు రాంచీకి వెళ్ళడానికి ఉపయోగించిన క్యాబ్ డ్రైవర్, ప్రయాణం మధ్యలో ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్టును గమనించాడు. హత్య వార్తలను చూసి, అందులోని ఫోటోలు తన క్యాబ్‌లో ప్రయాణించిన వ్యక్తులకు సరిపోలడం గమనించాడు. వెంటనే అతను పోలీసులకు సమాచారం అందించాడు. ఈ సమాచారం ఆధారంగా ఒక ప్రత్యేక బృందం జారండ్ వెళ్లి.. రాంచీలోని ఓయో రూమ్‌లో దాక్కున్న నిందితులను పట్టుకున్నారు. పోలీసులు టెక్నికల్, ఇతర ఆధారాల సహాయంతో నిందితులను అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు.

గ్రామాల మీదుగానే, పనులు షురూ!

హైదరాబాద్: ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు రోడ్డును కనెక్ట్ చేసేందుకు రేడియల్ రోడ్లు తెరపైకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ రోడ్డును అనుసంధానించడానికి ప్రస్తుతం ప్రణాళికలు జరుగుతున్నాయి. ఈ కొత్త మార్గాల నిర్మాణం హైదరాబాద్,చుట్టుపక్కల ప్రాంతాల మధ్య ట్రాఫిక్ సమస్యను సులభతరం చేస్తుందని అధికారులు భావిస్తున్నారు. తాజాగా.. శంషాబాద్ ఓఆర్ఆర్ ఎగ్జిట్ 17 నుంచి పరిగి ఆర్ఆర్ఆర్ వరకు సుమారు 55 కిలోమీటర్ల పొడవున రెండవ రేడియల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్ కోసం హెచ్ఎండీఏ ప్రస్తుతం మార్కింగ్ పనులు చేపడుతోంది. ఈ మార్గం శంషాబాద్ హుడా కాలనీ అండర్‌పాస్ వద్ద మొదలై వికారాబాద్‌లోని రాకంచర్ల వరకు ఉంటుంది.

ఈ రోడ్డు నిర్మాణం రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లోని నాలుగు మండలాలు మరియు 24 గ్రామాలకు అనుసంధానం చేస్తుంది. మార్కింగ్ పనులు పూర్తయిన తర్వాత, ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేస్తారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ మొత్తం 11 రేడియల్ రోడ్లను నిర్మించాలని ప్రణాళిక వేసింది. ఈ రోడ్లు ఎగ్జిట్స్ 2, 4, 8, 10, 13, 15, మరియు 17 నుంచి వివిధ ప్రాంతాలకు అనుసంధానించబడతాయి. ఈ రోడ్లు పూర్తయితే నగరానికి అన్ని వైపుల నుంచి అనుసంధానం పెరుగుతుంది. మిగిలిన రహదారుల ప్రతిపాదనలకు సంబంధించిన ప్రణాళికలు ఇంకా జరుగుతున్నాయి. ఈ రేడియల్ రోడ్ల నిర్మాణం వల్ల నగర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని భావిస్తున్నారు.

రేడియల్ రోడ్లు నిర్మించనున్న గ్రామాలు..

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో శంషాబాద్, కొత్వాల్ గూడ, అమ్మపల్లి, నర్కూడ, సుల్తాన్‌పల్లి, కాచారం, రాయన్నగూడ, మల్కారం, రామాంజపూర్.షాబాద్ మండలంలో సోలిపేట్, హైతాబాద్, పెద్దవీడు, దామర్లపల్లి, మాచన్‌పల్లి, నాగర్‌కుండ, బోన్‌గిరిపల్లి, షాబాద్, కొమరబండ, ఉబ్బగుంట, బొబ్బిలిగాం.వికారాబాద్ జిల్లా పూడూర మండలంలో కంకల్, మాచన్‌పల్లి, పరిగి మండలంలో మాదారం, రాకంచర్ల గ్రామాల గూండా రేడియల్ రోడ్లు నిర్మించనున్నారు.

కొత్త రైల్వే లైన్.. గోవాకు త్వరగా చేరుకోవచ్చు

వికారాబాద్: నుంచి నారాయణపేట జిల్లాలోని కృష్ణా (కర్ణాటక సరిహద్దు) వరకు ప్రతిపాదిం చిన కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్ అలైన్‌మెంట్ మారింది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు రైల్వే శాఖ ఈ మార్పులు చేసింది. ముఖ్యంగా కొడంగల్ నియోజక వర్గంలోని లగచర్ల ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పారిశ్రామిక కారిడార్ మీదుగా ఈ మార్గాన్ని తాజాగా సవరించారు. ఈ రైల్వే లైన్ దూరం 130.28 కి.మీ.గా నిర్ణయించారు. దీని అంచనా వ్యయం రూ. 2,784.11 కోట్లుగా రైల్వే శాఖ పేర్కొంది. ఈ ప్రాజెక్టుపై వచ్చే ఆదాయం 11 శాతం కంటే తక్కువగా ఉన్నందున భూసేకరణ వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని దక్షిణ మధ్య రైల్వే కోరింది. గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ లైన్ నిర్మాణ వ్యయాన్ని 100 శాతం కేంద్రమే భరించాలని రైల్వే మంత్రికి లేఖ రాశారు. అయితే, తక్కువ కారణంగా రైల్వే శాఖ ఈ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వంపై పెట్టింది. ప్రాజెక్ట్ అలైన్‌మెంట్ మార్పు వల్ల దూరం, అంచనా వ్యయం రెండూ పెరిగాయి. ఇదివరకు 120 కి.మీ.గా ఉన్న దూరం ఇప్పుడు 130.28 కి.మీ.కి పెరిగింది. మొదట రూ. 2 వేల కోట్లుగా ఉన్న అంచనా వ్యయం ఇప్పుడు రూ. 2,784.11 కోట్లకు చేరింది. ఈ మార్పుల వల్ల పారిశ్రామిక కారిడార్‌కు దగ్గరగా ఉన్న తునికిమెట్లలో కొత్త రైల్వే స్టేషన్‌ను ప్రతిపాదిం చారు. కొడంగల్ కూడా కారిడార్‌కు దగ్గరగా ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ వికారాబాద్, నారాయణ పేట జిల్లాల అభివృద్ధికి తోడ్పడుతుంది. ఈ నెల చివరి నాటికి రైల్వే బోర్డుకు డీపీఆర్ సమర్పించనున్నారు.

అలైన్‌మెంట్ మార్పుకు ముందు ప్రతిపాదించిన స్టేషన్లు పరిగి, కొడంగల్, హుస్నాబాద్, దౌల్తాబాద్, దమ్ముగూడ, నారాయణపేట, కున్సి కాగా.. అలైన్‌మెంట్ మార్పు తర్వాత ప్రతిపాదించిన పరిగి, కొడంగల్, మద్దూర్, బాలంపేట, అన్నసాగర్, నారాయణపేట, మక్తల్, తునికిమెట్ల స్టేషన్లను ప్రతిపాదించారు. ఈ కొత్త రైల్వే లైన్ హుబ్బళ్లి, గోవాకు దగ్గరి మార్గంగా మారనుంది. ప్రస్తుతం గోవాకు వెళ్లాలంటే జడ్చర్ల, కర్నూలు, గుంతక ల్, బళ్లారి మీదుగా ప్రయాణించాల్సి వస్తుంది. ఈ కొత్త మార్గం అందుబాటులోకి వస్తే కృష్ణా, రాయచూర్, హుబ్బళ్లి మీదుగా గోవాకు వెళ్లవచ్చు, దీనివల్ల ప్రయాణ దూరం సుమారు 40 కి.మీ. వరకు తగ్గే అవకాశం ఉంది.

జీవితాంతం వెంటాడుతుంది..

మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని పిల్లల భద్రత, మహిళల రక్షణే తమ ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మహిళా భద్రతపై కొత్త పాలసీని తీసుకువచ్చేందుకు మేధావులతో ఒక సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. పిల్లల్లో పోషకాహారం పెంపొందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పోషణ మాసం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 'గుడ్ టచ్, బ్యాడ్ టచ్' వంటి అంశాలపై అవగాహన కల్పించాలని.. డ్రగ్స్ నియంత్రణకు స్పెషల్ వింగ్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

పిల్లల భద్రత, మహిళా రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని.. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో సీఐఐ, యంగ్ ఇండియన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మాసూమ్ సమ్మిట్' 10వ వార్షికోత్సవానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ నెల 22వ తేదీన మహిళా భద్రతపై మేధావులు, ఉన్నతాధికారులు, స్వచ్ఛంద సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒక సదస్సును నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. వారు ఇచ్చిన అభిప్రాయాల ఆధారంగా కొత్త మహిళా భద్రతా పాలసీని తీసుకురానున్నట్లు ప్రకటించారు. పిల్లల రక్షణ అంటే మన భవిష్యత్తు రక్షణ అని తెలిపారు. పసితనంలో ఉన్నపుడు వారి మనసుల్లో నాటుకుపోయే భావనలే వారి జీవితాన్ని నిర్దేశిస్తాయని పేర్కొన్నారు. ఒక చిన్నారి గాయపడితే ఆ గాయం వారిని జీవితాంతం వెంటాడుతుందని వెల్లడించారు. అందుకే పిల్లలు నిర్భయంగా, స్వేచ్ఛగా, ధైర్యంగా జీవించే వాతావరణం కల్పించడం సమాజం బాధ్యత అని తెలిపారు. ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా పోషణ మాసం నిర్వహిస్తుందని వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లలకు మరింత పౌష్టికాహారం అందించేందుకు పరిశోధనలు చేసి మెనూలో మార్పులు చేసినట్లు మంత్రి సీతక్క వివరించారు.

ఆ నదిపై రబ్బర్ డ్యామ్..

తెలంగాణ: ప్రభుత్వం కామారెడ్డి జిల్లాలో మంజీరా నదిపై రాష్ట్రంలోనే మొట్టమొదటి రబ్బర్ డ్యామ్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. సుమారు రూ.520 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ డ్యామ్ ద్వారా 40 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నిజాంసాగర్ ఆయకట్టు రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. ఈ డ్యామ్ నిర్మాణానికి అంచనా వ్యయం సుమారు రూ.520 కోట్లు. ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం 40 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడం. ఈ కొత్త రబ్బర్ డ్యామ్ దీనితో పాటు నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. డ్యామ్ నుంచి 3.50 టీఎంసీల నీటిని పంప్ చేసేలా ప్రణాళికలు రూపొందించారు.

రబ్బర్ డ్యామ్ అంటే ఏమిటి?

సాధారణ కాంక్రీట్ డ్యామ్‌లతో పోలిస్తే రబ్బర్ డ్యామ్‌లు చాలా భిన్నమైనవి. ఇవి నది లేదా జలమార్గం గుండా అడ్డుగా ఏర్పాటు చేయబడిన రబ్బర్ ట్యూబ్‌లు లేదా బెలూన్‌ల వంటి నిర్మాణాలతో ఉంటాయి. వీటిని అవసరాన్ని బట్టి గాలితో లేదా నీటితో నింపి ఉంచుతారు. వరదలు వచ్చినప్పుడు లేదా నీరు అవసరం లేనప్పుడు ఈ ట్యూబ్‌లలోని గాలిని లేదా నీటిని బయటకు పంపి డ్యామ్‌ను ఫ్లాట్‌గా మార్చవచ్చు. దీనివల్ల నీటి ప్రవాహానికి అడ్డు ఉండదు. ఈ సాంకేతికత జలనిల్వలను సమర్థవంతంగా నిర్వహించడంలో, వరద నియంత్రణలోనూ సహాయపడుతుంది.

ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలు శుక్రవారం హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన రాష్ట్ర స్థాయి స్టాండింగ్ కమిటీ సమావేశంలో చర్చకు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13 పనులకు సంబంధించిన ప్రతిపాదనలు కమిటీ ముందు ఉంచగా.. వాటిలో రబ్బర్ డ్యామ్ ప్రతిపాదన కూడా ఉంది. ఈ డ్యామ్ డిజైన్ల నాణ్యతను నిర్ధారించడానికి, వాటిని సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్‌తో పరిశీలన చేయించాలని కమిటీ నిర్ణయించింది. ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభిస్తే.. ఇది నీటి పారుదల రంగంలో ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుంది. కొత్త సాంకేతికతలతో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ ప్రాజెక్టు ఒక ఉదాహరణగా నిలుస్తుంది.

ప్రతిరోజు 25వేల మందికి

రూ.5కే టిఫిన్..

హైదరాబాద్: నగరవాసులకు రేవంత్ సర్కార్ శుభవార్త చెప్పడానికి సిద్ధం అవుతుంది. ప్రతి రోజు నగరంలో సుమారు 25 వేల మందికి రూ.5కే టిఫిన్ అందించే అద్భుతమైన కార్యక్రమం ప్రారంభించబోతుంది. ఇంతకు ఇది ఏ స్కీమ్ అంటే ఇందిరమ్మ క్యాంటీన్లు. జీహెచ్ఎంసీ పరిధిలో పేదలు, రోజు వారి కూలీల కోసం రేవంత్ సర్కార్ ఇందిరమ్మ క్యాంటీన్లు ప్రారంభించనున్న సంగతి తెలిసిందే. వీటి ద్వారా ఐదు రూపాయలకే ఇడ్లీ, ఉప్మా, పూరి, మిల్లెట్ టిఫిన్స్ వంటి వాటిని అమల్లోకి తీసుకురానున్న సంగతి తెలిసిందే. ఆగస్టు 15 నాడే ఇందిరమ్మ క్యాంటీన్లను తెరవాలని భావించినప్పటికీ.. అది సాధ్యం కాలేదు. ఈక్రమంలో త్వరలోనే మొదటి దశలో భాగంగా నగరంలోని 60 ప్రాంతాల్లో ఇందిరమ్మ క్యాంటీన్లు ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమయం ఇస్తే వెంటనే ఇందిరమ్మ క్యాంటీన్లను ప్రారంభించనున్నారు. వీటి కోసం నగరవాసులు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. తొలి దశలో భాగంగా నగరంలోని 60 ఏరియాల్లో ఇందిరమ్మ క్యాంటీన్లు అందుబాటులోకి రానున్నాయి. అల్పాహారం, మిల్లెట్ టిఫిన్స్‌ను రూ.5కే అందించనున్నారు. ఇడ్లీ, మిల్లెట్ ఇడ్లీ, ఉప్మా, మిల్లెట్ ఉప్మా, పూరీ, పొంగల్ అందించనున్నారు. వారంలో ఆరు రోజులు ఇందిరమ్మ క్యాంటీన్లు అందుబాటులో ఉంటాయి. ఆదివారం వీటికి సెలవు. ఇందిరమ్మ క్యాంటీన్లలో ఒక్కో ప్లేట్ టిఫిన్ కోసం మొత్తం 19 రూపాయలు ఖర్చు అవుతుండగా.. దీనిలో జీహెచ్ఎంసీ వాటాగా రూ.14 చెల్లించనుండగా.. మిగతా 5 రూపాయలను జనాల నుంచి వసూలు చేస్తారు.

2013లో ఈ భోజన కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. పుష్కర కాలం నుంచి ఇవి పేద ప్రజలకు తక్కువ ధరకే ఆహారం అందిస్తున్నాయి. నగరంలోని పేదలు, కూలీలు, వివిధ పనుల మీద నగరానికి వచ్చేవారికి తక్కువ ధరలో భోజనం అందించా లనేది లక్ష్యం. నాంపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఈ పథకాన్ని మొదటగా ప్రారంభించారు. రైల్వే స్టేషన్లు, ఆస్పత్రులు, కూలీలు అధికంగా ఉండే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నగరంలోని 150 అన్నపూర్ణ కేంద్రాల్లో ప్రతిరోజు సుమారు 30 వేల మందికి భోజనం అందిస్తున్నారు. ఇప్పుడు మాత్రం 128 కేంద్రాల్లో భోజనం అందుతోంది. మిగిలిన కేంద్రాల్లో మరమ్మతులు జరుగుతున్నాయి.

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందని.. రెండేళ్ల కూతురి హత్య

మెదక్: వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందని.. తన రెండేళ్ల కన్నకూతురిని ప్రియుడితో కలసి దారుణంగా హత్య చేసి.. పూడ్చిపెట్టి పారిపోయిన అమానవీయ ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో శుక్రవారం వెలుగుచూసింది. శివ్వంపేట మండలం శభాష్‌పల్లి గ్రామానికి చెందిన మమత.. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం వడ్డేపల్లికి చెందిన బంటు భాస్కర్‌ను పెళ్లిచేసుకుంది. వీరికి మూడేళ్ల శరణ్, రెండేళ్ల తనుశ్రీ సంతానం. గతంలో మమత అత్తింట్లో గొడవపడి పుట్టింటికి వచ్చి వారం రోజులపాటు ఉంది. అదే గ్రామానికి చెందిన పాతనేరస్థుడు ఫయాజ్‌తో చనువుగా ఉంటూ కుమార్తెతో సహా కని పించకుండా పోయింది. ఈ మేరకు ఆమె తండ్రి కోట్ల రాజు.. మే 27న శివ్వంపేట పోలీసులకు కంప్లెయింట్ చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. మమత, ఫయాజ్‌లు ఏపీలోని పల్నాడు జిల్లా నరసరావు పేటలో ఉన్నట్లు గుర్తించారు. ఇద్దరినీ అదుపులోకి తీసుకుని శివ్వంపేట తరలించారు. పాప తనుశ్రీ ఏదని ప్రశ్నించగా.. మమత, ఫయాజ్ నీళ్లు నమలడంతో విచారించారు. తమ ఆనందానికి అడ్డుగా ఉందని భావించి తనుశ్రీని చంపేయాలని నిర్ణయిం చుకున్నారు. జూన్ 7న శభాష్‌పల్లికి తీసు కొచ్చి ఛాతీపై కొట్టి.. అంతమొందించాక, సంచిలో శవా న్ని ఉంచి.. కాల్వలో పూడ్చిపెట్టారు. మమత, ఫయాజ్‌లపై హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. నరసరావుపేట వెళ్లేటప్పుడు మమత తన కుమా ర్తె తనుశ్రీని మాత్రమే తీసుకెళ్లడంతో కుమారుడు శరణ్ చావు నుంచి తప్పించుకున్నాడని గ్రామస్థులు పేర్కొన్నారు.

ఏం నటించాడు భయ్యా..!

హైదరాబాద్: శివారు శంకర్‌పల్లి ప్రాంతంలో పట్టపగలు దారి దోపిడీ జరిగిన విషయం తెలిసిందే. సినీ ఫక్కీలో జరిగిన ఈ దోపిడీ కేసులో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి స్టీల్ వ్యాపారి దగ్గర డ్రైవర్‌గా పనిచేస్తున్న మధు అని పోలీసులు నిర్ధారించారు. వికారాబాద్ నుంచి రూ. 40 లక్షల నగదు తీసుకొస్తుండగా సినీ ఫక్కీలో దొంగలు దాడి చేసినట్లు డ్రామా క్రియేట్ చేసిన మధు.. తన గ్యాంగ్‌తో కలిసి ఈ నేరానికి పాల్పడ్డాడు.

మేడ్చల్ జిల్లా కీసరకు చెందిన స్టీల్ వ్యాపారి రాకేశ్ అగర్వాల్ తన వ్యాపారానికి సంబంధించిన రూ. 40 లక్షలు వసూలు చేయడానికి తన డ్రైవర్ మధు, సహాయకుడు సాయిబాబాను శుక్రవారం ఉదయం వికారాబాద్ పంపించాడు. డబ్బు తీసుకుని వీరు కారులో తిరిగి వస్తుండగా.. శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్-పర్వేద గ్రామాల మార్గంలోకి రాగానే వెనుక నుంచి వచ్చిన మరో కారు ఢీకొట్టింది. ఆ తర్వాత ఆ కారు రోడ్డుకు అడ్డంగా ఆగిపోయింది.మాస్కులు ధరించిన ముగ్గురు వ్యక్తులు కారు దిగి, డ్రైవర్ మధు, సహాయకుడు సాయిబాబాను రాయితో కారు అద్దం పగలగొట్టి నకిలీ తుపాకీ, కత్తితో బెదిరించారు. వారు భయపడి డబ్బుల బ్యాగు ఇవ్వగానే నిందితులు కారులో పరారయ్యారు. అయితే వారు నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లగానే కొత్తపల్లి వద్ద దొంగలు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొని బోల్తా పడింది. ఈ క్రమంలో డబ్బులున్న బ్యాగులో కొంత మొత్తం కింద పడిపోయింది. నిందితులు సుమారు రూ. 8.5 లక్షలు అక్కడే వదిలేసి మిగతా డబ్బుతో పారిపోయారు.

ఈ ఘటనపై మధు, సాయిబాబా పోలీసులకు సమాచారం అందించారు. అటుగా వచ్చిన శంకర్‌పల్లి పోలీసులు బోల్తా పడిన కారును రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న డబ్బును చూసి ఆశ్చర్యపోయారు. స్థానికుల నుంచి ఎనిమిదన్నర లక్షలు స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు, నిందితులు ఉపయోగించినది నకిలీ తుపాకీ అని గుర్తించారు. అంతేకాకుండా బోల్తాపడిన కారులో పురైలతో చేసిన దండలు, మద్యం సీసాలు కూడా లభ్యమయ్యాయి. ఆ కారు జడ్చర్లకు చెందిన వ్యక్తిదిగా గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు. మొత్తం సంఘటనను పరిశీలించగా ఇది దారి దోపిడీ కాదని.. పక్కా ప్లాన్ ప్రకారమే ఘటన జరిగి ఉంటుందని గ్రహించారు. ఈ మేరకు డ్రైవర్ మధుపై అనుమానంతో విచారణ వేగవంతం చేశారు. వికారాబాద్ నుంచి నగదు తీసుకు వస్తున్న విషయాన్ని డ్రైవర్ మధు తన గ్యాంగ్‌కు చెప్పి.. దోపిడీకి సంబంధించిన మొత్తం ప్రణాళికను సిద్ధం చేశాడని పోలీసులు కనుగొన్నారు. మధు, సాయిబాబాపై దాడి చేసినట్లు నటించి.. మిగతా దుండగులు డబ్బుతో పారిపోయినట్లు నిర్ధారించారు. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి డ్రైవర్ మధు అని తేలింది.

చిరంజీవి అలాంటివాడు కాదు..

ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ , మెగాస్టార్ చిరంజీవి మధ్య ఎంతో కాలంగా అనుబంధం కొనసాగుతోంది. ఏ విషయాన్నైనా నిర్మొహమాటంగా మాట్లాడే యండమూరి కొన్నిసార్లు మెగా ఫ్యాన్స్ నుంచి ట్రోలింగ్‌కి కూడా గురయ్యారు. యండమూరి రాసిన అభిలాష, రాక్షసుడు, డబ్బు ది పవరాఫ్ డబ్బు, నల్లంచు తెల్లచీర వంటి నవలలు చిరంజీవి కథానాయకుడిగా తెరకెక్కాయి.

యండమూరి డైరెక్షన్లో చిరంజీవి ఓ సినిమాలో నటించారు. అదే 'సువర్ణపురం పోలీస్‌స్టేషన్'. కానీ ఈ సినిమా కమర్షియల్‌గా సక్సెస్ కాలేదు. చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా శనివారం కళారవిందం సంస్థ యండమూరి వీరేంద్రనాథ్‌కి జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిరంజీవితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన గురించి కొన్ని కీలక విషయాలు వెల్లడించారు.

'చిరంజీవి సినిమా నిర్మాణంలో, కథల విషయంలో కల్పించుకుని డైరెక్టర్లకు సూచనలు చేస్తుంటారని చాలామంది అనుకుంటారు. కానీ అది నిజం కాదు. ఆయనతో నేను 15 సినిమాలకు పనిచేశా. తనకు సంబంధం లేని విషయాల్లో ఆయన ఏనాడూ వేలు పెట్టడం చూడలేదు. ఆయన కేవలం నటుడిగా తన పని తాను చేసుకుని వెళ్లిపోయారు. చిరంజీవిపై ఇలాంటి వార్తలు రావడం కరెక్ట్ కాదు' అని యండమూరి వీరేంద్రనాథ్ తెలిపారు. చిరంజీవిపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. కొంతకాలం క్రితం ఓ ఇంజనీరింగ్ కాలేజీ ఫంక్షన్ కు చీఫ్ గెస్టుగా హాజరైన యండమూరి వీరేంద్రనాథ్.. చిరంజీవి కుమారుడు రామ్‌చరణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'రామ్‌చరణ్‌ని హీరోని చేయాలని చిన్నప్పటి నుంచి వాళ్లమ్మ సురేఖ వాడికి కరాటే, డ్యాన్స్ నేర్పించేది. చరణ్‌కి దవడ సరిగ్గా ఉండేది కాదు. ఆపరేషన్ చేసి దాన్ని సవరించారు. 'మగధీర'తో వాడు స్టార్ హీరో అయ్యాడు' అని అన్నారు. అప్పట్లో ఆయన చేసిన వ్యాఖ్యలు మెగా ఫ్యాన్స్‌కి ఆగ్రహం తెప్పించాయి. యండమూరి రాసిన పుస్తకాల ఆవిష్కరణ సభలకు గతంలో చిరంజీవి చాలాసార్లు హాజరయ్యారు. తాజాగా తాను చిరంజీవి జీవిత చరిత్రను రాస్తున్నానని యండమూరి ప్రకటించారు.

ఆ రిలేషన్స్‌తో జీవితం నాశనమైంది..



బాలీవుడ్‌లో ఓ దశాబ్దం పాటు అగ్ర హీరోయిన్‌గా కొనసాగి ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించింది మనీషా కొయిరాలా. సుభాష్ ఘయ్ తీసిన '1942 ఎ లవ్ స్టోరీ' సినిమాలో మనీషా కొయిరాలా అందాన్ని మర్చిపోవడం బాలీవుడ్ ప్రేక్షకులకి అంత తేలిక కాదు. అంతలా మెస్మరైజ్ చేసింది మనీష. నేపాల్‌లో పుట్టి పెరిగిన మనీషా 'సౌదాగర్' అనే హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఆపై తెలుగు, తమిళ తెరపైనా తన అందం, అభినయంతో ప్రేక్షకులను అలరించింది. 'క్రిమినల్' మూవీలో ఆమె అందాలు, అమాయకత్వం తెలుగు ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. సౌత్‌లో ఆమె చేసిన బొంబాయి, ఒకేఒక్కడు చిత్రాలు ఘనవిజయం సాధించాయి. 2010లో తమ దేశానికి చెందిన వ్యాపారవేత్త సామ్రాట్ దహల్‌ను పెళ్లి చేసుకోగా.. 2012లో వీరిద్దరూ విడిపోయారు. అనుకోకుండా అదే ఏడాది అండాశయ క్యాన్సర్ బారిన పడింది. రెండేళ్ల పాటు చికిత్స తీసుకున్నాక దాని నుంచి కోలుకుని సాధారణ జీవితాన్ని గడుపుతోంది. ప్రస్తుతం తన వయసు పాత్రలు పోషించేందుకు సిద్ధమై బాలీవుడ్‌లో అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, వ్యక్తిగత జీవితానికి సంబంధించి అనేక విషయాలు షేర్ చేసుకుంది.

వెండితెరపై గ్లామర్‌ను గుబాళింపజేసిన మనీషా కొయిరాలా చాలా అఫైర్లు నడిపించినట్లు బాలీవుడ్‌లో కథలు కథలుగా చెప్పుకునేవారు 1996లో 'అగ్ని సాక్షి'లో కలిసి నటించినప్పుడు ఆమెకు నానా పటేకర్‌తో అనుబంధం ఏర్పడింది. అప్పటికే పెళ్లయిన నానా పటేకర్ తరుచూ తెల్లవారుజామున మనీషా ఇంటి నుంచి తిరిగి రావడాన్ని చాలామంది గమనించేవారు. తమ గురించి ఎవరేమనుకున్నా వారు మాత్రం ఏమీ పట్టనట్లుగా వ్యవహరించేవారు. ఆ తర్వాత 'సౌదాగర్'లో నటించిన వివేక్ ముష్రాన్‌తో, 'మార్కెట్' సినిమాలో అర్యన్ వెడ్‌తోనూ ఆమె సంబంధాలు కొనసాగించినట్లు వార్తలొచ్చాయి. అలాగే డీజే హుస్సేన్, క్రిస్పిన్ కొనరాయ్, సిసిల్ అంథోనీ, డోరిస్ వంటి పేర్లు కూడా వినిపించాయి. ఈ మొత్తం అనుభవాల తర్వాత 2010లో సామ్రాట్ దహాయ్‌ని ఆమె వివాహం చేసుకోగా రెండేళ్లకే విడాకులు తీసుకుంది.

తాజాగా తన రిలేషన్స్ గురించి మనీషా కొయిరాలా స్పందిస్తూ.. 'నా లైఫ్‌లో ఈ రిలేషన్‌షిప్స్ వల్ల చాలా టైమ్, ఎనర్జీ వేస్ట్ చేసుకున్నాను. ఇది నా వ్యక్తిగత జీవితంపైనా ప్రభావం చూపించింది. ప్రస్తుతం నేను సింగిల్‌గా ఉన్నా జీవితం ప్రశాంతంగా ఉంది. ఒంటరితనపు భావన కలుగుతున్నా కొన్ని సమయాల్లో ఆ ఆలోచనల నుంచి బయటికొచ్చి స్వతంత్రంగా జీవించడం గొప్ప అనుభవం' అని చెప్పుకొచ్చింది మనీషా కొయిరాలా.

మెగాఫోన్ పట్టనున్న సమంత..

తన అభినయంతో ప్రేక్షకులను అలరించిన సమంత, నిర్మాతగా కూడా తన ప్రతిభను నిరూపించుకుంది. ఫిలిం నగర్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం, సమంత త్వరలోనే దర్శకురాలిగా మారనుందట. ఈ ప్రాజెక్ట్ కోసం కథను కూడా సిద్ధం చేసిందని చెబుతున్నారు. కొత్త ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో సమంత సినిమాలు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. నిర్మాతగా 'శుభం' అనే చిత్రాన్ని తీయగా ప్రేక్షకులు ఆదరించారు. ఇప్పుడు దర్శకురాలిగా కూడా సమంత తన ప్రతిభను చూపుతుందా అన్న ఆసక్తి సినీ వర్గాల్లో నెలకొంది.

హీరోయిన్ సమంత గురించి పరిచయం అక్కర్లేదు. 2010లో 'ఏం మాయ చేశావె' అంటూ ప్రేక్షకుల్ని మాయ చేసిన ఈ చెన్నై చంద్రం అక్కడి వెనుదిరిగి చూసుకోలేదు. తెలుగు, తమిళ భాషల్లో అగ్ర హీరోలందరితో నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఆ తర్వాత అక్కినేని నాగచైతన్యని వివాహం చేసుకోగా.. మూడేళ్లకే వారి బంధం బీటలు వారింది. విడాకుల తర్వాత ఊ అంటామా మామా ఊఊ అంటావా అంటూ 'పుష్ప'లో ఐటెమ్ సాంగ్‌తో ఇరగదీసింది. 'ది ఫ్యామిలీ మెన్' వెబ్ సిరీస్‌లో శృంగార సన్నివేశాల్లో రెచ్చిపోయి నటించింది. కొన్నాళ్ల క్రితం మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడిన సమంతా చాలా ఇబ్బందులు పడింది. దాని చికిత్స కోసం విదేశాలకు సైతం వెళ్లింది. ఈ మధ్యకాలంలో నిర్మాతగా మారిని ఆమె ట్రాటాలా మూవింగ్ పిక్చర్స్ అనే బ్యానర్ ఏర్పాటు చేసిన కొత్త నటీనటులతో 'శుభం' అనే చిత్రాన్ని నిర్మించింది. నిర్మాతగా తొలి చిత్రంతోనే హిట్టు అందుకున్న సామ్.. తాజాగా 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తూనే దానికి నిర్మాతగా వ్యవహరిస్తోంది. అంతేకాకుండా బాలీవుడ్‌లో 'సిటాడెల్' వెబ్ సిరీస్‌తో ఆకట్టుకున్న ఆమె మరో ఆసక్తికరమైన వెబ్ సిరీస్‌లోనూ నటిస్తోంది.

తాజాగా సమంతకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు నటిగా, నిర్మాతగా డ్యుయెల్ రోల్ పోషించిన సమంత.. ఇప్పుడు మెగాఫోన్ పట్టబోతుందట. ఈ వార్త ఇప్పుడు సినీ ఇండస్ట్రీలో హాట్‌టాపిక్‌గా మారింది. ఓ వైపు నటిగా, నిర్మాతగా సినిమాలతో బిజీగా ఉంటూనే మరోవైపు ఎంట్రప్రెన్యూర్‌గా సమంత అనేక రంగాల్లో రాణిస్తోంది. చాలా సంస్థల్లో పెట్టుబడులు పెట్టి కోట్ల రూపాయలు ఆర్జిస్తోంది. ఇంత బిజీగా ఉన్న ఆమె ఇప్పుడు దర్శకురాలిగా మారాలని నిర్ణయించుకోవడం ఆసక్తి రేపుతోంది. ఇప్పటికే ఓ కథని సిద్ధం చేసుకుందని.. త్వరలోనే ఈ ప్రాజెక్టు సెట్స్ మీదికి వెళ్లనుందని వార్తలు వినిపిస్తున్నాయి. తన సొంత బ్యానర్‌పై అందరూ కొత్త నటీనటులతో ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారట. అంటే ఈ సినిమాకి నిర్మాత, డైరెక్టర్ సమంతనే అన్నమాట. అయితే ఈ వార్త నిజమా? కాదా? అన్నది తేలాల్సి ఉంది.

హీరోగా మహేష్ బాబు అన్న కొడుకు..

ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో హీరో రాబోతున్న సంగతి తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ బాబు అన్న రమేష్ బాబు కొడుకు జయకృష్ణ త్వరలో తెరంగేట్రం చేయనున్నాడు. 'Rx100' డైరెక్టర్ అజయ్ భూపతి చేతుల మీదుగా ఈ నట వారసుడు హీరోగా పరిచయం కాబోతున్నాడని చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు కానీ, ఇండస్ట్రీలో వినిపిస్తున్న టాక్ ప్రకారం వచ్చే నెలలో ఈ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వెళ్తుందని తెలుస్తోంది. తాజాగా ఈ సినిమా గురించి మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీని జయకృష్ణకు జోడీగా పరిశీలిస్తున్నారని అంటున్నారు. దాదాపు ఈ యంగ్ బ్యూటీనే హీరోయిన్ గా ఫైనలైజ్ చేసే అవకాశం ఉందని ఫిలిం సర్కిల్స్ లో చెప్పుకుంటున్నారు. రాషా ఈ ఏడాది ప్రారంభంలో 'ఆజాద్' అనే సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఇప్పుడు జయకృష్ణ డెబ్యూ మూవీతో టాలీవుడ్ లో అడుగుపెట్టనుందని తెలుస్తోంది.

ఒకప్పుడు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా రాణించిన రవీనా టాండన్.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. 'రథ సారధి', 'బంగారు బుల్లోడు', 'ఆకాశ వీధిలో' 'పాండవులు పాండవులు తుమ్మెద' వంటి తెలుగు చిత్రాల్లో నటించారు. సెకండ్ ఇన్నింగ్స్ లో సపోర్టింగ్ రోల్స్ తో బిజీగా గడుపుతోంది. 'కేజీఎఫ్ 2' లాంటి చిత్రాల్లో కీలక పాత్రల్లో మెరిశారు. అయితే ఇప్పుడు తన కుమార్తె రాషా తడానీని హీరోయిన్ గా నిలబెట్టాలని రవీనా భావిస్తున్నారు. 'ఆజాద్' ఆశించిన స్థాయిలో ఆడకపోయినా, రాషాకి మంచి పేరు తెచ్చిపెట్టింది. రవీనా టాండన్ కూతురు తెలుగు డెబ్యూ గురించి గతేడాదే వార్తలు వచ్చాయి. నందమూరి మోక్షజ్ఞ, డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కాంబోలో అనౌన్స్ చేసిన చిత్రంలో రాషా తడానీని కథానాయికగా తీసుకోబోతున్నారని ప్రచారం జరిగింది. కానీ ఆ ప్రాజెక్ట్ ఇంతవరకూ పట్టాలెక్కలేదు. అసలు సినిమా ఉందో లేదో కూడా ఎవరికి తెలియదం లేదు. ఇంతలోనే అమ్మడు ఇప్పుడు ఘట్టమనేని వారసుడి సరసన హీరోయిన్ గా కనిపించనుందని అంటున్నారు. 'Rx100', 'మహాసముద్రం', 'మంగళవారం' లాంటి డిఫరెంట్ సినిమాలు తెరకెక్కించిన అజయ్ భూపతి.. జయకృష్ణ కోసం ఓ మంచి ఎమోషనల్ లవ్ స్టోరీని రెడీ చేశారట. ఒకరిద్దరు పెద్ద నిర్మాతలు కలిసి ఈ నట వారసుడిని లాంచ్ చేసే బాధ్యత తీసుకున్నారని టాక్. సెప్టెంబర్ నెలాఖరున, లేదా అక్టోబర్ లో ఈ సినిమా సెట్స్ పైకి రానుందని అంటున్నారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్, మ్యూజిక్ సిటింగ్స్ జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటిస్తారేమో చూడాలి.

ఎన్టీఆర్‌తో కలిసి నటిస్తా

'బాణం' చిత్రంతో వెండితెరకు పరిచయమై విభిన్న చిత్రాలతో ఎంతో ప్రేక్షకుల్ని అలరిస్తూ వస్తున్నాడు నారా రోహిత్. సోలో, రౌడీ ఫెలో, అసుర, శంకర, అప్పట్లో ఒకడుండేవాడు, ప్రతినిధి, ఆటగాళ్లు, ప్రతినిధి 2, భైరవం.. తదితర చిత్రాలతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్నాడు. ప్రస్తుతం ' సుందరకాండ 'తో ప్రేక్షకుల్ని పలకరించేందుకు వస్తున్నాడు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించాడు. నారా రోహిత్‌కు జంటగా శ్రీదేవి విజయ్‌కుమార్ నటిస్తోంది. ఆగస్టు 27న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో నారా రోహిత్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ జోరుమీదున్నారు. అనేక అంశాలపై తన అభిప్రాయాలు చెబుతూ కొద్దిరోజులు తెగ వైరల్ అవుతున్నారు. 'వార్ 2' కంటే 'కూలీ' మూవీయే బాగుంది. అందుకు 'వార్ 2' చూడొద్దని నా ఫ్రెండ్స్‌కి చెప్పాను' అని నారా రోహిత్ అన్నట్లుగా వార్తలు వచ్చాయి. తాజా దీనిపై ఓ ఇంటర్వ్యూలో ఆయనకు ప్రశ్న ఎదురుకాగా ఆయన సమాధానమిచ్చారు. 'వార్ 2' కాంట్రవర్సీ నా దృష్టికి వచ్చింది. కానీ నేను ఆ ఆడియో వినలేదు. దాని గురించి స్పందించాలని కూడా అనుకోవడం లేదు. ఎన్టీఆర్‌తో నాకు మంచి స్నేహం ఉంది. మంచి కథ దొరికితే ఎన్టీఆర్‌తో కలిసి నటించేందుకు నేను సిద్ధమే' అని చెప్పుకొచ్చారు నారా రోహిత్. 'వార్ 2' వివాదంపై నారా రోహిత్ స్పందించడంతో ఈ వివాదం ఇక్కడితో ముగిసే అవకాశముంది. మూవీ గురించి మాట్లాడుతూ.. 'సుందరకాండ' మూవీ కుటుంబ సమేతంగా చూడాల్సిన సినిమా. ఇందులో లవ్‌తో ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ఉంటాయి. అందరికీ కచ్చితంగా నచ్చుతుందని నమ్మకముంది. ఈ సినిమాల్ని పెదనాన్న చంద్రబాబునాయుడు, సోదరుడు లోకేష్ చూస్తూ ఉంటారు. ఈ చిత్రాన్ని కూడా వాళ్లకి చూపిస్తా. రాజకీయాల్లోకి తప్పకుండా వెళ్తాను. కానీ ఎప్పుడు వెళ్లాలి అన్నదానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. టైమ్ వస్తే అన్నీ అవే జరిగిపోతాయి' అన్నారు నారా రోహిత్.

'రాగిణి'గా తమన్నా..

సినిమా ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు కొత్త ప్రయోగాలు చేస్తూ అభిమానులను ఆశ్చర్యపరుస్తున్న మిల్కీ బ్యూటీ తమన్నా. ఇప్పుడు మరో సెన్సేషనల్ ప్రాజెక్ట్‌లో అడుగుపెట్టబోతుందట. బాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన 'రాగిణి MMS ఫ్రాంచైజీ మూడో భాగంలో తమన్నా హీరోయిన్‌గా వస్తుందనే టాక్ ఫిలిం నగర్లో గట్టిగా వినిపిస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ గురించి ఏక్తా కపూర్‌తో తమన్నా చర్చలు జరిపిందని, ఇద్దరూ పాజిటివ్‌గా ఉన్నారని సమాచారం. సన్నీ లియోన్ చేసిన లి'రాగిణి MMS 2' లో బోల్డ్ రోల్ గుర్తుండేలా నిలిచింది. ఇప్పుడు తమన్నా కూడా కంఫర్ట్ జోన్లను బ్రేక్ చేసి బోల్డ్ రోల్‌కి సిద్ధమవుతుందని టాక్ వినిపిస్తోంది.

గతంలో ఇండియన్ సినిమాలంటే ఫ్యామిలీ సెంటిమెంట్, లవ్ స్టోరీలు వచ్చేవి. అప్పుడప్పుడు క్రైమ్ థ్రిల్లర్లు సందడి చేసేవి. అయితే మారుతున్న కాలంతో పాటు మన ఇండస్ట్రీ కూడా మారిపోయింది. హాలీవుడ్ రేంజులో యాక్షన్ థ్రిల్లర్లు, అడల్ట్ మూవీలు తెరకెక్కుతున్నాయి. పాతతరంలో పద్ధతిగా చీరలు, లంగావోణీలు కట్టుకుని కనిపించే హీరోయిన్లు ఇప్పుడు స్కర్టు, బికినీలు వేసుకుని అందాలు ఆరబోస్తున్నారు. పాత సినిమాల్లో వ్యాంప్ పాత్రలు, ఐటెమ్ సాంగ్స్‌కి ప్రత్యేక తారలు ఉండేవారు. తెలుగులో అయితే జ్యోతిలక్ష్మి, జయమాలిని, సిల్క్‌స్మిత, అనురాధ, అల్పాన్సా లాంటి వారు ఉండేవారు. ఇప్పుడైతే హీరోయిన్లే ఐటెమ్ సాంగ్స్ చేసేస్తున్నారు. ఇక బాలీవుడ్‌లో అయితే వేరే చెప్పనక్కర్లేదు. సినిమాల్లో ఎక్స్‌పోజింగ్, మితిమీరిన శృంగార సన్నివేశాలు కనిపిస్తుంటాయి. ఆ కోవలోనే వచ్చిన చిత్రం 'రాగిణి MMS 2'. ఇందులో శృంగార తార సన్నీలియోన్ రెచ్చిపోయి నటించింది. కమర్షియల్‌గానూ విజయం సాధించిన ఈ మూవీ సన్నీలియోన్‌కి బాలీవుడ్‌లో మంచి బ్రేక్ ఇచ్చింది. అంతకుముందు వచ్చిన 'రాగిని ఎంఎంఎస్' చిత్రానికి సీక్వెల్‌గా తెరకెక్కిన ఈ మూవీని బాలాజీ మోషన్ పిక్చర్స్, ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై జయసింహా గుప్తా, సునీల్ మౌర్య ప్రదాన్ కలిసి నిర్మించారు. దీనికి భూషణ్ పటేల్ దర్శకత్వం వహించారు.

తాజాగా ఈ చిత్రానికి కొనసాగింపుగా 'రాగిణి ఎంఎంఎస్ 3'ని తెరకెక్కించే పనిలో మేకర్స్ ఉన్నారట. ఈ మూవీలో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా నటించనుందన్న వార్త హల్‌చల్ చేస్తోంది. రెండో భాగంగా సన్నీలియోన్ చూపించిన గ్లామరస్ అండ్ బోల్డ్ ప్రజెన్స్‌ని ప్రేక్షకులు ఇప్పటికీ మరిచిపోలేదు. మరి ఇప్పుడు మూడో భాగంలో నటించనున్న తమన్నా ఏ మేరకు ఆకట్టుకుంటుందోనని బాలీవుడ్ వర్గాలు గుసగుసలాడుతున్నాయి. దీనిపై నిర్మాత ఏక్తా కపూర్‌తో తమన్నా చర్చించిందని, ఇద్దరూ దీనిపై పాజిటివ్‌గా ఉన్నారని తెలుస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించి డీల్ క్లోజ్ అయ్యే అవకాశాలున్నాయని బీటౌన్‌లో టాక్ నడుస్తోంది.